**Stay Alert, Stay Safe: Empowering Women with Safety Skills**

The Women Empowerment Cell and Internal Complaints Committee (ICC) of RIPER jointly organized an impactful session on *Stay Alert, Stay Safe: Empowering Women with Safety Skills* on **07 February 2027**. The session was led by **S. Asha Bhanu, Women Head Constable, Anantapur**, who provided valuable insights on self-defence, emergency response, and legal rights for women. The program witnessed enthusiastic participation from students and faculty, fostering awareness and confidence in personal safety. The event emphasized the importance of vigilance and preparedness, ensuring a safer environment for women.

ఆంధ్రప్రభ

# రైపర్‌లో మహిళలకు భద్రతా నైపుణ్యాలపై అవగాహన సదస్సు

**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 7, (ఆంధ్రప్రభ):** శుక్రవారం స్థానిక రైపర్ కళాశాలలో మహిళలకు భద్రతా నైపుణ్యాలపై అవగాహన అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్. ఆశా భాను, మహిళా ప్రధాన కానిస్టేబుల్, హాజరై మహిళలకు రక్షణ చట్టాలు, పోలీస్ విభాగం ద్వారా అందించబడుతున్న సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ తరహా అవగాహన కార్య క్రమాలు భవిష్యత్తులో మరిన్ని చోటుచేసుకోవాలని, మహిళలు ఆత్మరక్షణ, చట్టపరమైన అవగాహనతో ముందుకు సాగాలని ముఖ్య అతిథి ఎస్. ఆశా భాను మాట్లాడుతూ స్వీయరక్షణ నేర్చుకోవడం, మహిళలు కరాటే, తైక్వాండో, సెల్ఫ్ డిఫెన్స్ మెథడ్స్ వంటి విద్యలను అభ్యసించడంతో వారి భద్రతను పెంపొందించుకోవచ్చు. ఆత్మవిశ్వాసం పెంచుకోవడం, ధైర్యంగా వ్యవహరించడం, భయపడకుండా ఎదుర్కొనడంతో సవాళ్లను అధిగమించవచ్చు అని వారు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 100, 181 లాంటి హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేయడంతో రక్షణ పొందవచ్చన్నారు. ఏదైనా అసౌకర్యం కలిగే ఘటన ఎదురైతే వెంటనే ఆ విషయాన్ని కుటుంబ సభ్యులతో , నమ్మకమైన స్నేహితులతో చర్చించుకోవడంమంచిదన్నారు. ఈ సెమినార్‌లో విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. పద్మనాభరెడ్డి , డాక్టర్ వై. రవీంద్రా రెడ్డి , కరెస్పాండెంట్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్. వి ఉమామహేశ్వర రావు , ఐ.ఐ.సీ కోఆర్డినేటర్ డాక్టర్. విజయజ్యోతి , మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ త్రివేణి , శ్రావణి, డిప్లొమా హెచ్‌వోడీ షాకీర్ బాషా పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

08/02/2025 | Ananthapur | Page : 3
Source : https://epaper.prabhanews.com









# Awareness Program on

## Stay Alert, Stay Safe: Empowering Women with Safety Skills





**Inauguration**

**Speaker:** Smt. S. Asha Bhanu, Women Head Constable, Ananthapu-










Felicitation

## Organized by

*Women Empowermen Cell (WEC) & Internal Complaints Committee (ICC)*

**Raghavendra Institute of Pharmaceutical Education and Research (RIPER) - Autonomous**

07th February 2025 (Friday)